నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
సోమవారం
07। జులై,2025

# పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి



**బాపట్ల - నవభూమి :** ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్-టీచర్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు..విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు..సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థికి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు,కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించా లన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకో వాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు.

## ఘనంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వివాహ వేడుకలు



**దెందులూరు జులై 6 నవభూమి:** రెండు మనసుల్ని రెండు కుటుంబాల్ని రెండు జీవితాల్ని ముడివేసే అతిపెద్ద వివాహ వ్యవస్థ బలోపేతానికి కుటుంబ వ్యవస్థ మరింత బలోపేతం అవడానికి అందరూ ఆదర్శవంతమైన దంపతులుగా జీవితం గడపాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రాధమ్మ దంపతుల వివాహా వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపు రెడ్డి గూడెం శ్రీ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గం లోని పలు ఆలయాల్లో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సతీమణి రాధమ్మ తో పాటు కుమారుడు ప్రేమ్ బాబుతో కలిసి స్వామివార్లను దర్శించుకుని కుటుంబ సమేతంగా దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవితాంతం సంతోషంగా ఆదర్శవంతమైన జంటల ఉండాలని వేదపండితులు వారిని ఆశీర్వదించారు

## దెందులూరులో సుపరిపాలన తొలి అడుగు ప్రచారం





**దెందులూరు జులై 6 నవభూమి:** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని తప్పనిసరిగా నేరవేర్చి తీరుతుందని దెందులూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, పార్టీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, సంపంగి వేణుగోపాల తిలక్ , ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ , దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అన్నారు. దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లిపర భాస్కరరావు మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్, పార్టీ నాయకులు కార్యకర్తలుతో కలిసి సపరిపాలపై తొలి అడుగునయ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఇప్పిలి వెంకటేశ్వరరావు, పంచాయతీ వార్డు నెంబర్ బుర్ల బాలకృష్ణ బాలు యాదవ్, ఉప సర్పంచ్ బర్నాల అప్పారావు లతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలుపుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తొలి ఏకాదశికి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**దెందులూరు జులై 6 నవభూమి** ఏలూరు స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయానికి పోటెత్తిన భక్తులు,ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల ప్రకాష ఆచార్యులు మాట్లాడుతూ ఏకాదశి ప్రజలలో ఉండే చైతన్యానికి ప్రతీక,యోగ నిద్ర అంటే భూమిపై రాత్రి సమయాలు పెరుగుతున్నాయని చెప్పటానికి సూచన,అంటే ప్రజలలో నిద్ర సమయాలు పెరుగుతున్నాయి అన్నమాట,వానాకాలంలో వచ్చే మొదటి ఏకాదశి కనుక తొలి ఏకాదశి అని లౌకికంగా చెబుతారన్నారు.స్థితి కారుకుడైన విష్ణు పాల కడలిలో ఆషాడ శుద్ధ ఏకాదశి నాడు యోగనిద్రకు ఉపక్రమిస్తారు.దీనినే తొలి ఏకాదశి అని లేదా సయన ఏకాదశి అంటారన్నారు.ఈ పర్వదినం పురస్కరించుకొని యావన్మంది భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారి సంకీర్తనలతో,గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమరోగింది. ఆలయానికి విచ్చేసిన భక్తుల వారి గోత్రనామాలతో అష్టోత్తర శతనామ పూజలను నిర్వహించి.వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందికరంగా కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకున్నారు.





### మీ కోసం కాల్ సెంటర్

# 1100 సేవలను వినియోగించుకోండి

- 7వ తేదీన పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- పామిడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, జులై 06 నవభూమి** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవసిశీయిఎ.ఖజూ.స్త్రశీజ. అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 07వ తేదీన పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం :ఈనెల 07వ తేదీన సోమవారం పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పామిడి మండల కేంద్రంలోని జగన్నాథ పద్మావతి కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పామిడి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతపురం కలెక్టరేట్లో గ్రీవెన్స్ స్వీకరణ ఉండదని తెలిపారు.

# దెందులూరు కొల్లేరు నాయకులు ప్రెస్ మీట్

- కొల్లేరు ప్రజలకు డబ్బులు ఇవ్వాల్సి నీతి కబుర్ల డబ్బులు ఇచ్చి మాట్లాడండి





**దెందులూరు జులై 6 నవభూమి** దెందులూరు మాజీ ఎమ్మెల్యే కోఠారు అబ్బయ్య చౌదరి కొల్లేరు చేపల చెరువుల తవ్వకాలకు సంబంధించి కొల్లేరు వాసులనుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల లీజు సొమ్ములు తిరిగి చెల్లించే వరకు దెందులూరు మాజీ శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి ని వదిలే ప్రసక్తి లేదని కొల్లేరు సంఘ నాయకులతో కలిసి దెందులూరు నియోజక వర్గ స్థాయి కూటమి నాయకులు హెచ్చరించారు,ఏలూరులో జిల్లా టి డి పి కార్యాలయంలో ఆదివారం కొల్లేరు సంఘ నాయకులతో కలిసి దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటుచేశారు,ఈ ప్రెస్ మీట్ లో కొల్లేరు సంఘ నాయకులు సైదు సత్యనారాయణ,నేతల రవి,నంబూరి నాగరాజు,బొప్పన సుధాకర్ లు మాట్లాడుతూ ఈ నెల నాలుగవ తేదీన దెందులూరు మాజీ ఎమ్మెల్యే తన స్వగ్రామమైన కొండలరావు పాలెం లో ఏర్పాటు చేసిన నియోజక వర్గ స్థాయి వై సి పి కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ,తదితరులను అండగా చూసుకుని మా నాయకుడు చింతమనేని ప్రభాకర్ పై రెచ్చిపోయి మాట్లాడిన అబ్బయ్య చౌదరి పై కూటమి నాయకులు తీవ్ర స్థాయి విమర్శలతో విరుచుకు పడ్డారు,మీకు దమ్ము ధైర్యం ఉంటే మీరు కొల్లేరులో కోట్లాది రూపాయల లీజు వసూళ్ల పై బహిరంగ చర్చకు రావాలని నంబూరి నాగరాజు అనే కూటమి నాయకుడు అబ్బయ్య చౌదరి కి సవాల్ చేశాడు ,కొల్లేరు బాధితుల తరఫున మీ ఇంటిన ముట్టడించినప్పుడు నువ్వు నీ తండ్రి కొఠా రు రామచంద్రరావుతో కలిసి మేము మీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని మమ్మల్ని ఎందుకు ప్రశ్నించలేదని అబ్బయ్య చౌదరిని సూటిగా ప్రశ్నించారు,మా నాయకుడు చింతమనేని ప్రభాకర్ పదిమందికి భోజన%శీ% పెట్టే నాయకుడని మీలాగా కొల్లేరులో మీ మనుషులను పెట్టి లీజు వసూళ్లకు పాల్పడే నాయకుడు కాదని ఘాటైన విమర్శలు చేశారు,ఈ ప్రెస్ మీట్ లో నేతల రవి,సై దు సత్య నారాయణ,బొప్పన సుధాకర్ మాట్లాడుతూ మాజీ ఎమ్ ఎల్ ఏ కొల్లేరు లో లీజులు వసూలు చేయనప్పుడు కొంతమంది కూటమి నాయకులతో రాజీ చర్చలు ఎందుకు జరుపుతున్నారని ప్రశ్నించారు, కొల్లేరు సంఘ నాయకులకు మద్దతుగా నిలిచిన కూటమి నాయకులు మాజీ ఎం ఎల్ ఏ అబ్బయ్య చౌదరి కొల్లేరు వాసులకు ఆరు కోట్ల రూపాయలు చెల్లించేవరకు కొండలరావు పాలెం లో అబ్బయ్య చౌదరి ఇంటిని ముట్టడించి ధర్నాలు చేస్తూనే ఉంటామని కొల్లేరు సంఘ నాయకులకు మద్దతుగా నిలిచిన కూటమి నాయకుడు నంబూరి నాగరాజు దెందులూరు మాజీ ఎమ్ ఎల్ ఏ అబ్బయ్య చౌదరికి ప్రెస్ మీట్ ద్వారా హెచ్చరికలు చేశారు,ఈ కార్యక్రమం లో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాగంటి నారాయణ ప్రసాద్, టిడిపి యువ నేత దేవరపల్లి ఆదాము, పెదవేగి మండల టిడిపి అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు

# పార్టీకి నష్టం కలిగించే వ్యక్తులను ఉపేక్షించేది లేదు

- ఎన్నికల సమయంలో వైసీపీతో జతకట్టింది మీరు కాదా
- ఏడాది క్రితం నుండే వారు టీడీపీకి ఎటువంటి సంబంధం లేదు
- మధుబాబు నిన్న కౌన్సిలర్ చేసింది ఎమ్మెల్యే బీవీ నే
- పట్టణ టీడీపీ నాయకులు



**ఎమ్మిగనూరు, జులై 06 (నవభూమి)** తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ ముఖ్యమని పార్టీకి నష్టం కలిగిస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ పేరు చెప్పుకొని డబ్బులు ఎగ్గొట్టి, ఒంటికి బట్టలు వేసుకొని కుట్టుకు డబ్బులు ఇవ్వకుండా, పంచాయతీలు చేస్తానని వెల్డింగ్ పని చేసే వ్యక్తి నుండి డబ్బులు వసూలు చేసి, చంద్రన్న భీమా డబ్బులు డ్రా చేసుకొని కాలం గడిపే మాజీ కౌన్సిలర్ మధుబాబు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. ఎన్నికల సమయంలో వైసీపీతో జతకట్టి తెలుగుదేశం పార్టీకి కుట్రదారులగా వ్యవహరించిన మాజీ కౌన్సిలర్ మధుబాబు, మల్లికార్జునలు టీడీపీకి అవసరం లేదని, గత ఏడాది నుండే వారు టిడిపికి ఎటువంటి సంబంధం లేదని అది వారు గుర్తుంచుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, నాయకులు నరసింహ దామా, రంగస్వామి గౌడ్, కల్లీముల్లా, బందే నవాజ్, అంబేద్కర్, విజయలక్ష్మి, వీరేంద్రలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు మాజీ కౌన్సిలర్ మధుబాబు, లక్ష్మీదేవి, ఆయన కుమారుడు మల్లికార్జున రాజీనామాలపై వారు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి రాజీనామా చేసిన వ్యక్తులు రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తులు, వార్డు ప్రజలకు తెలియని వ్యక్తులను 2014లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ గా చేశారన్నారు. 2021లో కూడా వారికి రెండోసారి కౌన్సిలర్ టికెట్ ఇచ్చారని, ప్రేమ అభిమానం గౌరవం లేకనే రెండుసార్లు కౌన్సిలర్ టికెట్ ఇస్తారా దీనికి సమాధానం చెప్పాలన్నారు. ప్రజాసేవ చేసే వ్యక్తులను పార్టీలోకి తీసుకుంటాం. రాక్షస పాలన నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రంలో ఉన్న ప్రతి కార్యకర్త నాయకులు అహర్నిశలు కష్టపడ్డారన్నారు. 2024 ఎన్నికల సమయంలో ప్రతి కార్యకర్త నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తుంటే మధుబాబు, మల్లికార్జున మీ ఫోన్లు ఎందుకు స్విచ్ ఆఫ్ చేసుకుని పెట్టుకున్నారని సమాధానం చెప్పాలన్నారు. మీ వార్డులకు వస్తే అందుబాటులో లేరని, 2022 నాటినుండి గ్రూప్ రాజకీయాలు ప్రారంభించి టీడీపీలో మంచి వాతావరణాన్ని చెడుగట్టే ప్రయత్నం చేసింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, గురించి మాట్లాడే స్థాయి మీకు లేదని టీడీపీ నాయకులు సహించేది లేదన్నారు. వైసిపితో జతకట్టి పార్టీ వ్యవహారాలంతా లీకులు ఇచ్చింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. టిడిపి పార్టీ ఓ ఫ్యాక్టరీ లాంటిదని పదిమంది పోతారు 100 మంది వస్తారన్నారు. పార్టీకి కుట్రలు చేసే వ్యక్తులు ఏ పార్టీలో సరిగ్గా ఉండలేరన్నారు. అనంతరం టీడీపీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు మాట్లాడుతూ సినిమా థియేటర్లో పనిచేసే వ్యక్తిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, గుర్తించి కౌన్సిలర్ గా చేసి పైకి తీసుకొచ్చారని అటువంటివారు ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అమరావతికి వెళ్లే సమయంలో కార్యకర్తలకు, ప్రజలకు పనులు కావడానికి ఇక్కడ ఉండే ప్రముఖ వ్యక్తులకు ఎమ్మెల్యే బీవీ ఆదేశాలతో పని చేస్తా ఉంటే వారిమీద కూడా బురద జల్లడం సరికాదన్నారు. మధుబాబు చేసిన మోసాలు, చేసిన వ్యవహారాలంతా బయట పెడతామన్నారు. మధుబాబు భాదితులకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బుట్టా రేణుకను ఘనంగా సన్మానం

**ఎమ్మిగనూరు, జులై 06 (నవభూమి):** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ కి ఎమ్మిగనూరు 22 బి.సి కుల సంఘాల నాయకులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఘనంగా సన్మానించారు. హిందూ స్మశాన వాటిక పరిరక్షణ సమితి 22 బిసి కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంలో హిందూ స్మశాన వాటికలో కబ్జా చేసిన స్థలాన్ని బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ గారు ప్రత్యక్షంగా పరిశీలించి కబ్జాకు గురైన స్థలాన్ని ప్రత్యేక శ్రద్ధ చూపించి మున్సిపల్ కౌన్సిల్లో రద్దుపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుట్టా రేణుక, మాట్లాడుతూ 22 కులాల హిందూ స్మశాన వాటిక కబ్జా కాబడిన స్థలం కౌన్సిల్లో రద్దు పరిచినందుకు చాలా సంతోషంగా ఉందని, ఎమ్మిగనూరు నియోజవర్గ అభివృద్ధికి మేము ఎల్లవేళలా ప్రతిపక్షం సహకరిస్తుందని, అధికారపక్షం హిందూ స్మశాన వాటికకు సహకరించాలని,లేనిపక్షంలో మేము ఎల్లవేళలా సహకరిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,జిల్లా బిసి సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, 22 బి.సి కుల సంఘాల నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## కూటమి అరాచకపాలన గురించి ప్రజలకు వివరించండి

**పార్టీ బలోపేతానికి కృషి చేయండి**

**చింతకుంట వెంకటేశులు, వెన్నం శివారెడ్డి కు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత సూచన**



**అనంతపురం, జులై 6 నవభూమి:** కూటమి ప్రభుత్వం అరాచకాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని, వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ వైఎస్ఆర్‌సీపీ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా నియమితులైన చింతకుంట వెంకటేశు లు, వెన్నం శివారెడ్డి లు అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వారికి సూచించారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదవులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

## గ్రామ దేవత పాటిమ్మ తల్లికి ఆషాడఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు



**దెందులూరు జులై 6 నవభూమి:** దెందులూరు మండలంలోని కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటమ్మ తల్లి అమ్మవారికి పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్, శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాస్ హేమాలత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆషాడం సారెను అందించారు. పెరుగు గూడెం చల్ల చింతలపూడి తిమ్మన్నగూడెం గ్రామాల మధ్య వెలసిన శ్రీ పాటమ్మ తల్లి ఆలయంలో చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ నిర్వాహకులు పర్వతనేని ప్రభాకర్ రావు, పలువురు భక్తులు అమ్మవారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున ఆదివారం శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు

## మాడుగులలో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి టీకాలు



**మాడుగుల జులై 7 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ పశువైద్య శాలలో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయక సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.అలాగే పెంపుడు కుక్కలు పెంపకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కుక్కల పెంపకం దారులు అధికంగా పాల్గొన్నారు.

## భాజపా టిడిపి కూటమి అన్ని హామీలు అమలుచేసి అందిస్తున్నాం

**బిజెపి సీనియర్ నేత మండూరి బుజ్జి గోపాల్**

**దెందులూరునవభూమి:-** కేంద్రంలో భాజపా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏపీ అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని టిడిపి భాజపా జనసేన కూటమి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతామని దెందులూరు మండలం బిజెపి సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ అన్నారు ఆదివారం దెందులూరు మండలం గాలయగుడెం పంచాయతీ పరిధిలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు గాలయగూడెం సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు మరియు జనసేన భాజపా టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సుపరిపాలన పై తొలి అడుగు అనే కార్యక్రమం పై కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
సోమవారం
07। జులై,2025

# కూటమి ప్రభుత్వంతోనే బీసీలకు పునర్వైభవం



**తిరుపతి నవభూమి:** 'గత పాలకులు బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కుతోంది. ఈ ప్రభుత్వంలోనే బీసీలకు పునర్వైభవం వచ్చింది' అని మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత పేర్కొన్నారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం, అంబేద్కర్– పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలో జరిగిన 'బీసీ ఆత్మగౌరవ భరోసా' సభలో వీరు మాట్లాడారు. రాష్ట్రంలో 67 లక్షల మందికి తల్లికి వందనం ఇస్తే అందులో 29.7 లక్షల మంది బీసీలు, 11 లక్షల మంది ఎస్సీలు ఉన్నారని మంత్రి అనగాని అన్నారు. మైనారిటీలతో కలుపుకొని 53 లక్షలమంది వెనుకబడిన తరగతులవారు ఉన్నారని వివరించారు. చంద్రబాబు అడిగినందువల్లే ప్రధాని మోదీ దేశంలో కులగణన చేపట్టనున్నారన్నారు. మనం పోరాటం చేయాల్సిన అవసరం లేకుండానే కూటమి ప్రభుత్వం బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తోందని చెప్పారు. 'అధికారంలో ఉన్నన్నాళ్లు బీసీల బాగోగులు పట్టించుకోలేదు. దౌర్జన్యాలు, దాడులు చేశారు. 15 సంవత్సరాల అమర్‌నాథ్‌గౌడ్‌ను నడిరోడ్డుమీద పెట్రోలుపోసి తగులబెట్టారు. అలాంటి వారు ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు బీసీలకు న్యాయం చేస్తామంటున్నారు' అం టూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైసీపీపై ధ్వజమెత్తారు. 'తన మంత్రివర్గంలో సమర్థులనే కొనసాగించి మిగిలినవారిని తీసేస్తానన్న జగన్.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మార్చలేదుగానీ పక్కజిల్లాలోని అనిల్‌కుమార్ యాదవ్‌ను మార్చారు.

## క్యాన్సర్ పేషెంట్ చికిత్సకి ఐఎఫ్ఫీ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం



**సింగరాయకొండ, జూలై 6 (నవభూమి):** నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న సింగరాయకొండకు చెందిన సుల్తాన్ భాషకు కందుకూరులోని ఐఎఫ్ఫీ ఫౌండేషన్ ఆదుకుంటూ, రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందించింది. అనారోగ్య పరిస్థితుల మధ్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుల్తాన్ భాషకు, అదే గ్రామానికి చెందిన నాయబ్ రసూల్ (యస్.ఎన్.ఆర్.) ద్వారా ఫౌండేషన్‌ను సంప్రదించారు.సుల్తాన్ భార్య గత ఐదేళ్లుగా కుల, మత భేదాలకతీతంగా సేవా కార్యక్రమాలలో క్రియాశీలంగా ఉన్నది. ఆమె విజ్ఞప్తికి స్పందించిన ఐఎఫ్ఫీ ఫౌండేషన్, తమకు లభించిన దాతల సహకారంతో రూ.20,000 మంజూరు చేసింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యదర్శి షంషేర్ మాట్లాడుతూ, "అవసరమైన వారికి మేమెప్పుడూ అందుబాటులో ఉంటాం. ఇది మన సమాజ బాధ్యత" అని తెలిపారు. సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు



**ఆత్రేయపురం,జులై 6, (నవభూమి) :** దేశంలో సామాజిక న్యాయ సాధనకు అసమాన కృషి చేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల ఉద్ధరణ కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

## వైసిపి జిల్లా కార్యదర్శి శ్రీనుకు అభిమానులు కార్యకర్తలు శుభాకాంక్షలు





**ఉప్పలగుప్తం (నవభూమి)**వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పొగాకు శీను ఆయన స్వగ్రామునందు వివిధ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు పొగకు శ్రీను మాట్లాడుతూ నన్ను నియమించినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు చర్ల జగ్గి రెడ్డి మాజీ మంత్రివర్యులు విశ్వరూప్ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం జడ్పిటిసి గెడ్డం సంపద రావు పార్టీ సీనియర్ నాయకులు మోటూరు సత్యం బాబు మరియు పేరూరు సర్పంచ్ దాసరి డేవిడ్ అరుణ అరుణ ఎస్ యానం గ్రామ కమిటీ అధ్యక్షులు లంకే శీను రేవు రాజేష్, ముత్తాబత్తుల సురేష్, లంకే చిరంజీవి, మట్ట నాని , తాడి పండు, అంబటి శ్రీను, సంఘాని నరసింహారావు, దేంగేటి అయ్యప్ప, మల్లాడి చంద్రశేఖర్ పేయ్యిల రమణ, ముది దుర్గ బాబు, మట్ట కట్టయ్య, పాము వెంకటేష్ రావు మరియు వైఎస్ఆర్సిపి పులగుప్తం పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపినారు

## కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో మరియు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలు అర్జీలను ఇవ్వవచ్చు నని ఆయన తెలియ జేశారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చని ఆయన తెలియజేశారు. ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని ఆయన తెలియ జేశారు. అలాగే వారి అర్జీలు నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసు కోవడానికి1100 నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు.

## ఖాదర్‌పూర్ దళితవాడలో సుపరిపాలన

# తొలిఅడుగు కార్యక్రమం

- అన్నవరపు నారాయణరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,అల్లంపాడు బూత్ కన్వీనర్ షేక్ కాజా హుస్సేన్
- టిడిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం



**మర్రిపాడు (నవభూమి)న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా అమరావతి సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు, ఆనం రామనారాయణరెడ్డి, ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు గంగాధర్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు,బీమవరం మాజీ సొసైటీ చైర్మన్, ఎర్రమల చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి సూచనలతో ఖాదర్పూర్ టిడిపి నాయకులు అన్నవరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అల్లంపాడు బూత్ కన్వీనర్,ఖాజా హుస్సేన్, ఖాదర్పూర్ టిడిపి దళిత యువ నాయకుడు కన్నెమారకాల ప్రసాద్, మురళి, ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఖాదర్పూర్ ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ హామీల్లో ప్రభుత్వం అమలులో చేసిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏదైతే చెప్పారు తూచా తప్పకుండా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబుకే దక్కుతుందని వారు అన్నారు అదేవిధంగా ఎన్టీఆర్ పెన్షన్ పెరిగిన పెన్షన్లైతేనేమి, తల్లికి వందనం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్న క్యాంటీన్లు, అలాగే గత ప్రభుత్వం చదువుకున్న యువకులకు డీఎస్సీ పేరుతో మోసం చేశారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం తిరకముందే యువకులకు మేఘా డీఎస్సీ విడుదల చేసిన ఘనత మన ముఖ్యమంత్రివర్లకే దక్కుతుందని అదేవిధంగా ప్రతి మహిళకు ఆగస్టు 15 తారీకు నుండి ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అలాగే కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం భూమున్న ప్రతి రైతుకి ఏడాదికి 20000 చొప్పున మూడు కంతుల్లో ఇచ్చే విధంగా చర్యలు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు కూటమి ప్రభుత్వం సంవత్సరం తిరక్క ముందే సంక్షేమ పథకాలతో దూసుకుపోతుందని అన్నారు ప్రజలు ఎల్లవేళ మాకు సహకరిస్తే ముందు ముందు మరెన్నో పథకాలతో మీ ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నెమారక రామస్వామి, ప్రసాద్, జనసేన యువ నాయకుడు, కన్నె మరకలు హరికృష్ణ, శ్రీను ఘటం తుడుం మురళి వెంకటరావు, మాజీ సర్పంచ్ ఏగోని నరసింహారెడ్డి,వెంకటేశ్వర్లు, అన్నవరపు తిరుపత రెడ్డి,గువ్వల పెంచల్ రెడ్డి, టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుటిడిపి నాయకులు అన్నవరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అల్లంపాడు బూత్ కన్వీనర్ షేక్ కాజా హుస్సేన్,కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా అమరావతి సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు, ఆనం రామనారాయణరెడ్డి, ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు గంగాధర్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు,బీమవరం మాజీ సొసైటీ చైర్మన్, ఎర్రమల చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి సూచనలతో ఖాదర్పూర్ టిడిపి నాయకులు అన్నవరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అల్లంపాడు బూత్ కన్వీనర్,ఖాజా హుస్సేన్, ఖాదర్పూర్ టిడిపి దళిత యువ నాయకుడు కన్నెమారకాల ప్రసాద్, మురళి, ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఖాదర్పూర్ ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ హామీల్లో ప్రభుత్వం అమలులో చేసిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏదైతే చెప్పారు తూచా తప్పకుండా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబుకే దక్కుతుందని వారు అన్నారు అదేవిధంగా ఎన్టీఆర్ పెన్షన్ పెరిగిన పెన్షన్లైతేనేమి, తల్లికి వందనం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్న క్యాంటీన్లు, అలాగే గత ప్రభుత్వం చదువుకున్న యువకులకు డీఎస్సీ పేరుతో మోసం చేశారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం తిరకముందే యువకులకు మేఘా డీఎస్సీ విడుదల చేసిన ఘనత మన ముఖ్యమంత్రివర్లకే దక్కుతుందని అదేవిధంగా ప్రతి మహిళకు ఆగస్టు 15 తారీకు నుండి ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అలాగే కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం భూమున్న ప్రతి రైతుకి ఏడాదికి 20000 చొప్పున మూడు కంతుల్లో ఇచ్చే విధంగా చర్యలు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు కూటమి ప్రభుత్వం సంవత్సరం తిరక్క ముందే సంక్షేమ పథకాలతో దూసుకుపోతుందని అన్నారు ప్రజలు ఎల్లవేళ మాకు సహకరిస్తే ముందు ముందు మరెన్నో పథకాలతో మీ ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నెమారక రామస్వామి, ప్రసాద్, జనసేన యువ నాయకుడు, కన్నె మరకలు హరికృష్ణ, శ్రీను ఘటం తుడుం మురళి వెంకటరావు, మాజీ సర్పంచ్ ఏగోని నరసింహారెడ్డి,వెంకటేశ్వర్లు, అన్నవరపు తిరుపత రెడ్డి,గువ్వల పెంచల్ రెడ్డి, టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ వ్యవస్థ కన్నా న్యాయవ్యవస్థ చాలా ఉన్నతమైనది

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి



**నెల్లూరు,జులై 6,(నవభూమి)::** రాజకీయ వ్యవస్థ కన్నా న్యాయవ్యవస్థ చాలా ఉన్నతమైనది దానిని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం నెల్లూరులోని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ ప్యానెల్ తో నిర్వహించిన అభినందన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతీయ న్యాయవ్యవస్థ చాలా పటిష్టమైనదని సామాన్యులు ఇంకా న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు.న్యాయవ్యవస్థ రాజకీయాలకతీతంగా ఉండాలన్నారు. రాజకీయ వ్యవస్థలో ఉండే కుమ్ములు, కొట్లాటలు న్యాయవ్యవస్థలో ఉండకూడదని అభిప్రాయపడ్డారు.ఏసీ సుబ్బారెడ్డి నుండి ఆనం వివేకానంద రెడ్డి వరకు దాదాపు తొమ్మిది దశాబ్దాలుగా రాజకీయాలలో ఆనం కుటుంబం మనుగడ సాగిస్తున్నామని,దానికి కారణం అప్పటినుండి నేటి వరకు హితులు అయిన వారి సలహాలు సూచనలతోనే సాధ్యమైందని ఆయన అన్నారు. తాను కూడా 1977 వ సంవత్సరంలో లా పట్టా పొందినప్పటికీ,దానిని రిజిస్టర్ చేసుకోలేదని తనతో పాటు చదివిన వారు పలువురు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రతి సంవత్సరం ఆనాటి మిత్రులతో సమావేశం ఏర్పరచుకొని చర్చించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ పీఠికలో సనాతన ధర్మం గురించి చర్చించడం జరిగిందన్నారు. పరిస్థితుల దృష్ట్యా నేడు సనాతన ధర్మం మరియు హిందూ ధర్మం గురించి చర్చించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్తతరం వారు రాజకీయ వ్యవస్థలకు వస్తున్నారని అదే విధంగా ఎప్పటికప్పుడు న్యాయవ్యవస్థలో కూడా మార్పులు చెందుతూ ఉంటాయని అన్నారు. వ్యవస్థను మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా భార్ అసోసియేషన్ మీటింగ్లు జరిగాయని ఇప్పుడు జరిగిన బార్ అసోసియేషన్ మీటింగ్లో పాల్గొనడం జరిగింది అన్నారు. రాజకీయ వ్యవస్థలో మనుగడ కోసం సిద్ధాంతాలు ఉండేవని నేడు అధికారమే సిద్ధాంతమని,వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా న్యాయవ్యస్త పనిచేయాలని కోరారు. రాజకీయాలకతీతంగా పనిచేసేవారు కేవలం 10 శాతం మాత్రమే ఉంటారని రాజకీయ ఎన్నికల అప్పుడు ఆ శాతం కొంత పెరుగుతుందని అన్నారు. అధికారం లేనప్పుడు ఎవరు అందుబాటులో ఉండరని అన్నారు.సామాన్యులకు భరోసా,భద్రత మన వ్యవస్థ అని తెలిపారు.నమ్ముకున్న వారికి సరైన న్యాయం జరిగినప్పుడే న్యాయవ్యవస్థపై దృఢ మైన నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఎప్పుడు లేని విధంగా బార్ ఎన్నికలు ఈసారి పోటా పోటీగా జరిగాయన్నారు. అసోసియేషన్ సభ్యులు కోర్టు అభివృద్ధి,సోదర లాయర్లకు ఏమి చేయాలని కృషి చేయాలి అన్నారు.ఎన్నో సందర్భాలు, ఇబ్బందికర పరిస్థితులలో సీనియర్ న్యాయబధులు చంద్రన్న మరియు శీనన్నను కలిసి ముందుకు నడిపించారన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తరపున ఎన్నికైన సభ్యులకు సముచిత రీతిలో సత్కరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయ్యప్ప రెడ్డి,జనరల్ సెక్రెటరీ నాగరాజు జాయింట్ సెక్రెటరీ నారాయణ,సీనియర్ లాయర్లు శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ 125వ జన్మదిన వేడుకలు

**బాపట్ల – నవభూమి:** ఆదివారం బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో గవర్నమెంట్ ఆఫ్ఇండియా మై భారత్ యూత్అఫైర్స్ అండ్ స్పోర్ట్స్మెర యువ భారత్ గుంటూరు (మై భారత్) వారి సౌజన్యంతో ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరువీధుల శంకర ప్రసాద్ మాట్లాడుతూ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యులు భారతీయ జనసంఘ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించినటువంటి దేశ భక్తుడు ముఖర్జీ అని అన్నారు. గౌరవ అతిథిగా తిలక్ , సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ న్యాయవాదిగా ఉంటూ హిందూ మహాసభ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడుగా పని చేసి జనసంఘ ను స్థాపించి దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన మహోన్నతమైనటువంటి వ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. దేశ విభజనను వ్యతిరేకించి న వారిలో ముఖ్యమైన వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ నేతృత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసి దేశభక్తిని చాటుకున్నారు అని అన్నారు. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమానికి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ పురుషోత్తం రావు జివిస్ ప్రియా బడుగు కిషోర్ సీనియర్ ఇంటర్ విద్యార్థులు , రోజెస్టీవో సెక్రటరీ పొందుగుల ప్రసాద్ రావు నల్లమోతు శామ్యూల్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు




## వైయస్సార్ సీపీ మంచి నాయకుడిని కోల్పోయింది

### మదన్ మోహన్ రెడ్డికు నివాళులర్పించిన అనంత





**అనంతపురం, జులై 6: నవభూమి** వైయస్సార్ సీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తపోవనంకు చెందిన బి.మదన్ మోహన్ రెడ్డి మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం తపోవనంలో పార్థివదేహానికి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. సందర్భంగా అనంత మాట్లాడుతూ.. మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ సీపీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ప్రజా సమస్యల పట్ల కృషి: ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం మండలం, సరిపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరిస్తున్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, పందు వెంకటేశ్వరరావు, గుత్తుల నాగేశ్వరరావు, చీకట్ల ఏసుబాబు, గెడ్డాం సత్యనారాయణ, పొలమూరి వెంకటరెడ్డి, మట్టా రాజశేఖర్,మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జగ్జీవన్ జ్యోతి పథకాన్ని ప్రవేశ పెట్టింది చంద్రబాబే

### కదిరికోట ఆదెన్న

### డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘననివాళులు అర్పించిన టిడిపి నేతలు

**ఎమ్మిగనూరు, జులై 06 (నవభూమి):** దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని టిడిపి నాయకులు "కదిరికోట ఆదెన్న" పేర్కొన్నారు. ఆది వారం ఎమ్మిగనూరు పట్టణంలో.. ఎస్సీ కాలనీ నందు స్వాతంత్ర్య సమరయోధుడు,దళితుల ఆశాజ్యోతి,మాజీ భారత ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 39 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రతకు, జాతి సమైక్యతకు కృషిచేసి భారత రాజ్యాంగానికి కాపలాదారుడుగా వ్యవహరించి అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన జగ్జీవన్ రామ్ పేరిట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 2014–19 తన హయాంలో.. ఎస్సీ,ఎస్టీల ఉచిత విద్యుత్ పథకానికి లి"జగ్జీవన్ జ్యోతి"లి గా నామకరణం చేసి మహనీయులను గౌరవించిన ఘనత చంద్రబాబుదే నన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా హైదరాబాదు నడిబొడ్డున జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నెలకొల్పిన ఘనత ఎన్టీఆర్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. దేశానికి విశిష్ట సేవలు అందించిన జగ్జీవన్ రామ్ కు భారతరత్న బిరుదు ప్రకటించి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని,యస్.సాల్మన్, అల్వాల ప్రసాద్, కలుగొట్ల మోహన్, జగతాప్ జై పాల్, జాలవాడి ఏ సన్న, కదిరికోట ఏసేపు, పందికోన సురేష్, టి.ఈరన్న, ఏ. ఆనంద్, సందె పోగు అశోక్, భాస్కర్,మద్రి ప్రతాప్, కదిరికోట ప్రభుదాసు,యోహెూ షువ తదితరులు పాల్గొన్నారు.







## ప్రణమిల్లుతున్నాం

**నందిగామ, నవభూమి:–**ఇప్పటివరకు తమకు సాగునీరందించి జీవన ప్రమాణాల పెరుగుదలకు కారణమైన వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకానికి ఆయకట్టు రైతులు చేతులెత్తి మొక్కారు. పలు గ్రామాల రైతులు శుక్రవారం ట్రాక్టర్లపై వచ్చి పథకం పరిస్థితిని పరిశీలించారు. ప్రభుత్వ సాయంతో ఈ పథకం ఈ ఏడాది నుంచైనా పనిచేయాలని కోరారు. చాలాకాలం తరువాత పథకంలోని మోటార్లను, ప్యానల్ బోర్డులను పరిశీలించిన అన్నదాతలు ఉద్వేగానికి గురయ్యారు. సాగునీటి పథకానికి మరమ్మతులు చేయించి ఆదుకోవాలని వారంతా ప్రభుత్వాన్ని కోరారు. మూడు రోజులుగా రైతులు వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకాల పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నారు. ఏ క్షణంలో నిధులు విడుదలైనా పనులు ప్రారంభించేలా తీర్చిదిద్దుతున్నారు. ఐదేళ్లుగా నిలిచిపోయి ఉన్న ఈ పథకంలో నాలుగు మోటార్లు ఉన్నాయి. వీటిలో ఒక మోటారుకు తాత్కాలిక మరమ్మతులు చేపడితే పనిచేసే అవకాశం ఉందని గతంలోని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. అలాగే, విద్యుతను పునరుద్ధరించి సదరు మోటార్లను పరిక్షించాల్సి ఉంది. కనీసం ఒక మోటారు పనిచేసినా ఆయకట్టు రైతులు ధైర్యంగా సాగు ప్రారంభించుకోవచ్చు. కాగా, నిధులు ఇప్పించే స్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులు పథకం వైపు తిరిగి చూడకపోవడం తమను ఆవేదనకు గురిచేస్తోందని వారన్నారు. మూడు రోజుల క్రితం ఈ పథకం పరిశీలనకు వచ్చిన ఎన్ఎస్పీ, ఐడీసీ అధికారులు తిరిగి అటువైపు చూడలేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు ఈ పథకాన్ని సందర్శించి స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ నెలకుదిటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఏఎస్పేట దర్గా

### ఏ ఎస్ పేటకు తరలివస్తున్న భక్తులు
### దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు
### యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు





**ఆత్మకూరు నవభూమి జులై 5:** ప్రముఖ యాత్ర స్థలంగా వి రాజులుతున్న ఏఎస్పేటలోని శ్రీ అజ్రత్ సయ్యద్ కాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గా వద్ద భక్తులతో సందడి ఏర్పడింది. నెల్లూరులో జరుగుతున్న బారాసాహె దర్గా రొట్టెల పండుగ సందర్భంగా అక్కడికి వస్తున్న లక్షలాది మంది భక్తులు అక్కడ ప్రార్థనల అనంతరం ఏఎస్పేట దర్గా సందర్శనకు వేలాధిగా తరలివస్తున్నారు. యాత్రికులతో ఏ ఎస్ పేట దర్గా పరిసర ప్రాంతాలు జన సందోహంతో నిండిపోయాయి. దర్గా లో ఉన్న శ్రీ హాజరత్ అమ్మాజీల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి గలేపులు పూల దుప్పట్లు సమాధులపై కప్పారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ రొట్టెల పండగ సందర్భంగా యుఎస్ పేట పురవీధుల్లో ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. దర్గాలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యుత్ లైటింగ్ షామియానాలు తాగునీటి వసతి కల్పించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో దర్గా వద్ద దొంగల దోపిడీలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేశారు. డీఎస్పీ పర్యవేక్షణలో సిఐలు ఎస్ఐలు వారి సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. వైద్యాధికారుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.

## శ్రీత్యాగరాజ 67వ వార్షికోత్సవంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ







**అనంతపురం జులై 06 నవభూమి :** అనంతపురం నగరంలోని లోని బాల మురళి కృష్ణ ఆడిటోరియం నందు జరుగుతున్న శ్రీ త్యాగరాజ సంగీత వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ జెల్ మురళి , హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహ బుగ్గయ్య చౌదరి అధ్యక్షులు, శ్రీ కవి వెంగన్న , రజక సంఘం డైరెక్టర్ పరమేష్ , పోస్టల్ యూనియన్ కృష్ణయ్య కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు కళాకారులు, చిన్నారులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీతానికి చేసినటువంటి కృషిని ఎప్పటికీ మరిచిపోలేమని, సంగీత వారసత్వాన్ని ప్రతి చిన్నారులు నేర్చుకోవాలని సంగీతం , నృత్యాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలియజేశారు. అలాగే మైసూరు వరదరాజు అనంతపురానికి ఈ క్షేత్రానికి ఎంతో మేలు చేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘానికి అధ్యక్షునిగా ఎంపికైనటువంటి బుగ్గయ్య చౌదరి ని ఎంపీ సన్మానించారు. అనంతరం చిన్నారుల నృత్యాన్ని ప్రదర్శించడం జరిగినది. చిన్నారులు కూచిపూడి భరతనాట్యం, సంగీతాన్ని తప్పకుండా నేర్చుకుని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, జిల్లాకి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, వీటితోపాటు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలియజేశారు.

## ఘనంగా పీర్లు ఊరేగింపు

**ఉరవకొండ నవభూమి జూలై 06:** విడపనకల్ మండల కేంద్రంలోని కొలువుదీరిన పీర్ల ఊరేగింపు తెల్లవారుజామున వైభవంగా నిర్వహించారు. పీరు సాయిబులు పీర్లను పట్టుకొని గుట్ట కింద ప్రధాన రహదారుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రహదారి పొడవునా ప్రజలు భక్తిశ్రద్ధలతో పీర్లకు పూజలు చేశారు. ఊరేగింపు చూసేందుకు చుట్టుపక్క గ్రామాలతోపాటు నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు



## ఎమ్. కోటపాడులో సుపరిపాలన డోర్ టు డోర్ కార్యక్రమం



**మాడుగుల జులై 7 నవభూమి :** మండలం లోని ఎమ్.కోటపాడు గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సుపరిపాలన డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు టీడీపీ స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి మరువాడ ఈశ్వరరావు ఆధ్వర్యం లో ఎమ్. కోటపాడు గ్రామం లోని 16, 17, 18, బూత్ లలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు గురించి , అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ జల్లు చిన్నం నాయుడు , ఎమ్.కోటపాడు గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లా గంగు నాయుడు, ఉపాధ్యక్షులు గుమ్మాల రామకృష్ణ , కోశాధికారి తాటికొండ మహేష్ , కార్యదర్శి అప్పారావు ఎక్స్ ప్రెసిడెంట్ గండేపల్లి అప్పారావు, కన్వీనర్ తాటికొండ ప్రసాద్, కో కన్వీనర్లు పిల్లా చిన్నం నాయుడు, ద్వారపూడి శ్రీను , జనసేన పార్టీ మండల కార్యదర్శి పిల్లా నాయుడు , సీనియర్ నాయకులు గుమ్మాల నానాజీ, వార్డు మెంబర్ బుదిరెడ్ల కన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారంలో మండల నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి





**సీతారాంపురం–నవభూమి:** మండలం లోని మారం రెడ్డి పల్లి గ్రామంలో మండల నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి , మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివెల జ్యోతి , మాజీ ఎంపీటీసీ సభ్యులు కలివెల బాలస్వామి ఆధ్వర్యంలో ఆదివారం నాడు మారం రెడ్డి పల్లి గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గాజులపల్లి చంద్ర రెడ్డి మాట్లాడుతూ అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. చదువుకుంటున్న ప్రతి బిడ్డకు అమ్మ ఒడినందించి ప్రతి తల్లి కళ్ళల్లో ఆనందం చూసేలా చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు దక్కు తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు టీడీపీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్ : మంత్రి సంధ్యారాణి

**పార్వతీపురం, నవభూమి:–** “వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఒక సైకో. ఆయన పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది.” అని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు ద్వారా ఆదివారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “మాజీ సీఎం జగన్.. తల్లి, చెల్లిని మోసం చేశారు. బాబాయిని హత్య చేయించారు. చెల్లి క్యారెక్టర్‌పై సొంత పత్రికలో అసభ్యకరంగా రాయించిన జగన్ ఒక పెద్ద దొంగ. సీఎం చంద్రబాబు ప్రజలను బాగు చేస్తారు. జగన్.. ప్రజలను చంపేస్తారు. వైసీపీ కార్యకర్త ఆయన కారు కింద పడిపోయి చనిపోతే కనీసం పట్టించుకోలేదు. క్యాన్సర్‌తో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తకు సీఎం చంద్రబాబు ఫోన్ చేసి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నారు. ఇది సైకో జగన్‌తో పాటు ఆ పార్టీ నాయకులకు కనిపించడం లేదా?” అని అన్నారు.




## రూట్స్ సేవలు ఆదర్శనీయం: మంత్రి సవిత



**విజయవాడ, నవభూమి:–**పన్నెండేళ్లుగా పేదలకు, కేన్సర్ రోగులకు సేవలందిస్తున్న రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఎంతోమందికి ఆదర్శనీయమని మంత్రి సవిత అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని పీబీ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం ‘రూట్స్ హెల్త్ సర్వీస్–2025’ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణకు చెందిన ఏడుగురు డాక్టర్లకు రూట్స్ హెల్త్ ఫౌండేషన్ అవార్డులు అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ అత్యుత్తమ సేవలందించిన డాక్టర్లను పన్నెండేళ్లుగా సన్మానించడం గొప్ప విషయమన్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఏపీఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏ.విద్యాసాగర్ తదితరులు ప్రసంగించారు. అనంతరం కేన్సర్‌తో బాధపడుతున్న పన్నెండేళ్ల భక్తసింగ్ అనే బాలుడికి రూట్స్ హెల్త్ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించింది. కార్యక్రమంలో సినీనటుడు సుమన్, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పోలవరపు విజయభాస్కర్, డాక్టర్లు రమణమూర్తి, సమరం, మురళీకృష తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మొహర్రం




**మచిలీపట్నం నవభూమి:–** మొహర్రంను పురస్కరించుకుని మచిలీపట్నంలో ఆదివారం వేలాది మంది ముస్లింలు చెస్ట్ బీటింగ్(మాతం) నిర్వహించారు. ‘గిరోహె మిరన్‌షా’ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరోహె హజరత్ హుస్సేన్, ఇజ్జత్ దళాలు వేర్వేరుగా పాల్గొన్నాయి. వేలాది మంది ముస్లింలు రక్తతర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర.. గాయపడిన వారికి కట్లు కట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ఆదివారం వేలాది మంది షియా ముస్లింలు నల్ల దుస్తులు ధరించి మాతం నిర్వహించారు. దొరకోటలోని పీర్ల వద్ద నవాబు వంశీయుల వారసులు మీర్ ఫజుల్ అలీఖాన్, వారి కుటుంబ సభ్యులు, షియా ముస్లింలు పీర్ల వద్ద శోకతప్త హృదయాలతో ప్రార్థనలు చేశారు. పలువురు షియా ముస్లింలు దొరకోట వద్ద తలపై కత్తితో గాట్లు పెట్టుకుని అమరులైన ఇమాంహుస్సేన్ వారి కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. పట్టణంలోని మొత్తం 40 పీర్ల చావిళ్ల నుంచి పీర్లు దొరకోట పీర్ల వెంట రాగా సాయంత్రం జుర్రేరువాగుకు చేరుకున్నాయి. అక్కడ పీర్లను శుద్ధి చేసి తిరిగి పీర్ల చావిళ్లకు చేర్చారు. ఇక్కడ నిర్వహించే మొహర్రం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది.

## ఆటో కార్మికులకు అండగా ఉంటాం



**ఇచ్ఛాపురం–నవభూమి:**ఆటో కార్మికులకు అండగా ఉండి వారి సమస్యలపై ప్రభుత్వంతో పోరాటాం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వామనమూర్తి అన్నారు. ఆదివారం పట్టణ పరిధి ఆటో యూనియన్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఆటోల ఫిట్‌నెస్ కోసం ఎచ్చెర్ల వెళ్లాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఎప్పటీలాగే ఇచ్ఛాపు రంలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం సరైంది కాదన్నారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయి ఆటోయూనియన్ సభ్యులంతా భారీ ర్యాలీ నిర్వహించి మీ సమస్యలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆటోయూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.మోహన్‌రెడ్డి, హరి, సభ్యులు ఉలాసి ఎర్రయ్యరెడ్డి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతులకు సహకారం

**కవిటి, నవభూమి:–**పాడిరైతులకు మేలు చేసేలా రాష్ట్ర ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. రామయ్యపుట్టుగలో పాడిరైతులకు పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే సబ్సిడీ పశుదాణాను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాడిరైతులకు సహకారం అందించే దిశగా ప్ర భుత్వం నిధులు వెచ్చించి వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. పాడి రైతులకు సగం ధరకే దాణాను అందిస్తున్నామన్నారు. రైతులు పశు సంవర్ధక శాఖ ద్వారా లబ్ధిపొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఏఎంసీ చైర్మన్ మణిచంద్రప్రకాష్, పీఏసీఎస్ అధ్యక్షుడు వాసుదేవ్ ప్రదాన్, నేతలు బి.రమేష్, పి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ భేటీ



**బాపట్ల – నవభూమి:** ఆదివారం ఉండవల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాద పూర్వకంగా వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురుంచి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు. సంవత్సర పాలనలో బాపట్ల నియోజకవర్గంలో ఇప్పుడు వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రి కి నరేంద్ర వర్మ తెలియచేశారు. అదే విధంగా రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు,రాబోయే రోజుల్లో వివిధ శాఖల వారీగా చెప్పట్టే రూ. 97,18,00,000ల అభివృద్ధి కార్యక్రమాల మీద సిద్ధం చేసిన ప్రణాళికలను , ప్రతిపాదానలను ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇటీవలే పీ4 లో భాగంగా బాపట్ల పట్టణం లోని బేతని కాలనీలో నివాసం ఉంటున్న చిన్నారులు సందీప్, హేమ శ్రీ లను నరేంద్ర వర్మ దత్తత తీసుకున్న విషయం ని ప్రస్తావించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత సాహితీ ఉత్సవం





**అనంతపురం జూలై 06 నవభూమి:** లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు వడ్డి సుధాకర్ సారథ్యంలో, ఉపాధ్యక్షులు జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని సెంట్రల్ లైబ్రరీ హాల్ నందు అనంత సాహితీ ఉత్సవం పేరుతో జాతీయ శతాధిక కవిసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డి సుధాకర్ మాట్లాడుతూ లేపాక్షి ఫౌండేషన్ ప్రతి జిల్లాలోనూ వినూత్నమైన రీతిలో కార్యక్రమాలు చేస్తూ యువతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్దే చర్యలు చేపడుతున్నామని విద్యార్థి దశనుంచే తెలుగు భాష పై సాహిత్యం పై పట్టు సాధించేలా విద్యాలయాల్లో శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, తెలుగుభాషా అభివృద్ధిలో లేపాక్షి ఫౌండేషన్ ముందుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శాలువా మొమెంటోలతో ఘనసత్కారం చేశారు. అతిథుల చేతుల మీదుగా రాష్ట్ర జిల్లా కమిటీలకు ఎన్నికైనవారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు ఇతర జిల్లాల ప్రతినిధులు శ్రీనివాసులు చంద్రశేఖర్ విజయ్ కుమార్ బాలాజీ అంపయ్య శశికళ ఉదయ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ చిర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక సముద్రతీరంలో కొట్టుకుపోతున్న యువకుడిని రక్షించిన పోలీసులు, గజఈతగాళ్ళ



**బాపట్ల – నవభూమి :** ఆదివారం గుంటూరు పట్టణం ప్రగతి నగర్ కు చెందిన ఉదయ్ రాజు బాపట్ల సూర్యలంక తీర ప్రాంతంలో సముద్రంలో మునుగుతూ ఒక్కసారిగా వచ్చిన అలల దాటికి సముద్రంలోకి కొట్టుకుపోతు కేకలు వెయ్యగా సూర్యలంక అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం.పోతురాజు, విక్టర్, గజ ఈతగాళ్లు అతనిని గమనించి అందరు కలిసి ప్రాణాలకు తెగించి సముద్రంలో కొట్టుకుపోతున్న యువకుడిని రక్షించారు. 108 ద్వారా బాపట్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు . హెడ్ కానిస్టేబుల్ పోతురాజు, విక్టర్, గజ ఈతగాళ్లు సుందరయ్య, రామయ్య, నాగేశ్వరావు, మీరా సాయిబు, దుర్గ, కార్తీక్, బాలు, హొమ్ గార్డ్ నరసింహ మూర్తి ఉన్నారు.

## ఇమామ్ హుస్సేన్ పరివారానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే గిడ్డి



**మామిడికుదురు. జూలై 6. నవభూమి** మొహరం సంతాప దినాల 11వ రోజు కార్యక్రమంలో. మామిడికుదురు మండలంలో మామిడికుదురు నగరం గ్రామాలలో ఆదివారం ముస్లింలు ఎంతో నిష్టతో హజరత్ ఇమామ్ హుస్సేన్ పరివారానికి జరిగిన సంతాప కార్యక్రమంలో పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు మొహరం సంతాప కార్యక్రమాలు సాయంత్రంతో ముగిసాయి అసుర సందర్భంగా మసీదురులో ప్రత్యేక ప్రార్థనలు చేసి పంజాల నుంచి గు మ్మటాలను పీర్లను ఊరేగిస్తూ హుస్సేన్ పరివారానికి . వివిధ గ్రామాల నలుమూలల నుంచి వచ్చిన ముస్లిం భక్తులు కన్నీటి వీడ్కోలు పలికారు.